



ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు

నేడే ఫైనల్స్

"ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు, పవర్డ్‌బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు, రియల్ పార్టనర్స్ స్వర్ణసీమ సుకేతన" ఫైనల్స్ గురువారం విజయవాడలో జరగనున్నాయి. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాలతో పాటు తమిళనాడు, కర్ణాటక విజేతలు కలిపి మొత్తం 15 మంది పాల్గొంటారు. ఫైనల్స్‌లో ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు ఉంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని 83 కేంద్రాల్లో ఈనెల 5, 6, 7, 8 తేదీల్లో పోటీలు నిర్వహించగా, 12వేల మందికిపైగా మహిళలు పాల్గొన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల స్థాయిలో విజేతలుగా నిలిచిన మహిళలు రాష్ట్రస్థాయిలో జరిగే ఫైనల్స్‌కు అర్హత సాధించారు. గుడివాడలో జరిగిన ముగ్గుల పోటీల్లో విజేతగా నిలిచిన పూజిత కృష్ణాజిల్లా తరపున ఈ ఫైనల్స్‌లో పాల్గొంటున్నారు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ.



విధుల్లో చేరాలంటూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రతులను మువ్వ చెరువులో వదులుతున్న అంగన్వాడీలు

30 రోజుల అంగన్‌వాడీ

అలుపెరగని పోరాటంతో దూసుకెళ్తున్న మగువలు

నెలరోజుల్లో ఎన్నో ఆటుపోట్లు.. ఆటంకాలు.. అరెస్టులు..

- అయినా ఆగకుండా వినూత్నంగా నిరసనలు
- తాజాగా విధుల్లో చేరాలని షోకాజ్ నోటీసులు
- డిమాండ్ల సాధనే లక్ష్యంగా వెనకడుగు వేయని వైనం
- ప్రభుత్వం దిగొచ్చే వరకూ విరమించేది లేదని హుకుం
- విజయవాడలోని ధర్నాచౌక్‌లో అలుపెరగని పోరు
- మచిలీపట్నంలోనూ వినూత్న నిరసనల హోరు

ఆడవారు.. పైగా అంగన్వాడీలే కదా.. అలసిపోతారనుకున్నారు. అడుగడుగునా ఆటంకాలు సృష్టించారు. జుట్టుపట్టి లాగారు.. చీరలు చించేశారు.. ఎత్తి కుదేశారు.. ఈడ్చి పడేశారు.. వాహనాల్లో కుక్కికుక్కి అరెస్టులు చేశారు.. అయినా ఆగకపోవడంతో నోటీసులిచ్చారు.. ఉద్యోగాలు తొలగిస్తామని బెదిరించారు.. అయినా వెనకడుగు వేయక బిగిసిన పిడికిలిని మరింత బిగించారు అంగన్వాడీలు. ప్రభుత్వ పక్షపాత ధోరణికి వెరవక.. పోలీసుల నిరంకుశ వైఖరికి నీరసించిపోక.. అలుపెరగక ఆందోళన చేస్తూనే ఉన్నారు. 30 రోజులు దాటి మరింత ముందుకు సాగుతున్నారు.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లాలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మె నెల రోజులకు చేరింది. గతనెల 12వ తేదీన జిల్లావ్యాప్తంగా సమ్మెబాట పట్టారు. గ్రాట్యుటీ అమలు చేయాలని, తెలంగాణాలో కంటే వెయ్యి రూపాయలు అధికంగా వేతనాలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న అద్దె, ఇతరత్రా బకాయిలను విడుదల చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తమ కుటుంబాలకు ప్రయోజనం కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో అంగన్వాడీలు ఈ సమ్మెబాట పట్టారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంతో పాటు అవనిగడ్డ, మువ్వ, గుడివాడ, పామర్రు, బంటుమిల్లి, కంకిపాడు తదితర ప్రాంతాల్లో రిలే దీక్షలు చేపట్టారు. విజయవాడలోని ధర్నాచౌక్‌లో, జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు తదితర ప్రాంతాల్లో నిరసనలు తెలుపుతున్నారు. వీరికి పలు ఉద్యోగ, ప్రజా సంఘాలు, సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు, టీడీపీ, జనసేన, కాంగ్రెస్ మద్దతు తెలియజేశాయి. ప్రభుత్వం పలుమార్లు అంగన్వాడీల సంఘాల నాయకులతో చర్చలు జరిపినా

- మిగతా 6లో

ప్రయాణం కష్టమే..!

కష్టతరంగా మారిన పండుగ ప్రయాణం



పీఎన్‌బీఎస్‌లో రద్దీ



బ్యాగులతో ఇళ్లకు బయల్దేరిన విద్యార్థులు

సంక్రాంతి పండుగకు రాకపోకలు చుక్కలు చూపిస్తున్నాయి. ఆర్టీసీ రెగ్యులర్‌తో పాటు స్పెషల్ బస్సుల రిజర్వేషన్లు పూర్తవడం, రైళ్లలోనూ ఇదే పరిస్థితి కొనసాగడంతో ప్రయాణికులు మరో మార్గాన్ని వెతుక్కుంటున్నారు. మూడు రోజుల్లో పరిస్థితి మరింత దుర్లభంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఆర్టీసీ బస్సులు, రైళ్లు ఫుల్

- హైదరాబాద్ నుంచి పెరిగిన రాకపోకలు
- మూడు రోజుల్లో మరింత దుర్లభమే..
- విద్యార్థులు, తల్లిదండ్రుల రాకపోకలు భారీగా..
- రాయలసీమ, ఉత్తరాంధ్రకు స్పెషల్ బస్సులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వచ్చేందుకు ప్రయాణ కష్టాలు మొదలయ్యాయి. హైదరాబాద్ నుంచి విజయవాడకు 3 లక్షల మంది ప్రయాణికులను తీసుకురావడం దుర్లభంగా మారింది. ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, రైళ్లు, విమానాలన్నీ కలిపినా మూడు రోజులకు 1,85,000 మందిని తీసుకురావచ్చు. మరో 1,25,000 మందిని ఎలా తీసుకురావాలన్నదే ప్రశ్న. కార్లు, క్యాబ్‌లు, సొంత వాహనాలపై ఆధారపడితే తప్ప వీరంతా బెజవాడ రాలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఈసారి ఎన్‌హెచ్-65పై వాహనాల రద్దీ తారస్థాయిలో ఉండే అవకాశం కనిపిస్తోంది.

మూడు రోజుల్లో ఎంతమంది..?

హైదరాబాద్ నుంచి విజయవాడకు ఆర్టీసీ షెడ్యూల్ బస్సులన్నీ హౌస్‌ఫుల్ అయ్యాయి. స్పెషల్ బస్సుల్లో 90 శాతం పైగా రిజర్వేషన్ జరిగిపోయింది. హైదరాబాద్‌కు పంపిన ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులన్నీ కిటకిటలాడుతూ విజయవాడ వస్తున్నాయి. కాగా, ఈ సంక్రాంతికి హైదరాబాద్ నుంచి రెండున్నర లక్షల మందికి పైగా వస్తారన్నది ఆర్టీసీ అంచనాగా ఉంది. గత కొన్నేళ్లుగా వస్తున్న పండుగ ప్రయాణాల గణాంకాల ప్రాతిపదికగా ఆర్టీసీ అధికారులు ఈ లెక్కలు వేస్తున్నారు. విజయవాడకే కాకుండా ఇక్కడి నుంచి ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి జిల్లాలకు వెళ్లేవారితో కలిపితే 3 లక్షల మంది ఉంటారు. హైదరాబాద్ నుంచి వచ్చే వారిలో కేవలం ఇటు ఏపీఎస్‌ఆర్టీసీ, అటు టీఎస్‌ఆర్టీసీ రోజుకు సగటున 1,000 బస్సుల చొప్పున నడిపినా 40 వేల మంది మాత్రమే వచ్చే అవకాశం ఉంది. విమానాల్లో అయితే రోజుకు 1,000 మందిలోపు మాత్రమే తీసుకొచ్చే అవకాశం ఉంది. ఇక ఒక రైల్లో 1,728 మందిని మాత్రమే తీసుకురావచ్చు.



రైల్వేస్టేషన్‌లో విద్యార్థుల పడిగాపులు

సికింద్రాబాద్, హైదరాబాద్ నుంచి విజయవాడకు గరిష్ఠంగా 12 రైళ్లు ఉన్నాయి. ఈ లెక్కన చూస్తే రోజుకు 20 వేల మంది ప్రయాణికులను లెక్కేస్తే మూడు రోజుల్లో 60 వేల మందే వచ్చే అవకాశం ఉంది. ఈ లెక్కన బస్సు, రైలు, విమానాల ద్వారా సగటున మొత్తంగా మూడు రోజుల పాటు 1,85,000 మందే వచ్చే అవకాశం ఉంటుంది. మిగిలిన 1,25,000 మందిని తీసుకురావటం కత్తిమీద సామే. కార్లు, క్యాబ్‌లపై రావాలంటే భారీగా చేతి చమురు వదిలించుకోవాల్సి వస్తుంది.

కిటకిట..!

ప్రయాణికులు, విద్యార్థులతో పీఎన్‌బీఎస్, రైల్వేస్టేషన్ కిటకిట

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : కళాశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో బుధవారం పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ (పీఎన్‌బీఎస్), రైల్వేస్టేషన్లు కిటకిటలాడాయి. వారం పాటు సెలవులు ప్రకటించడంతో పిల్లల్ని తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులు వస్తున్నారు. దీంతో రాకపోకలు సాగించే వారితో పీఎన్‌బీఎస్, రైల్వేస్టేషన్ కిక్కిరిసిపోయాయి. షెడ్యూల్ బస్సులు నూరుశాతం ఫుల్ అయ్యాయి. విద్యార్థుల రద్దీ పెరిగితే మరిన్ని స్పెషల్స్ నడుపుతామని ఆర్టీసీ పీఎన్‌బీఎస్ డీసీటీఎం బషీర్ 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఇందులో భాగంగానే 23 స్పెషల్ బస్సులను నడిపారు. రాజమండ్రి, విశాఖపట్నం, రాయలసీమకు వీటిని నడిపారు. మరోవైపు రైల్వేస్టేషన్‌లో కూడా రద్దీ కనిపించింది.

ఒంటరిగా..

ఎంపీ కేశినేని నానిని అనుసరించని ముఖ్య అనుచరులు

బేగ్, గన్నే ప్రసాద్, బొమ్మసాని సుబ్బారావు టీడీపీలోనే..

- ఒంటరిగానే వైసీపీ తీర్థం పుచ్చుకున్న ఎంపీ
- నందిగామ ఎమ్మెల్యే కారులో సీఎం వద్దకు..
- అచ్చెన్నాయుడిని కలిసిన ఎంఎస్ బేగ్
- లోకేశ్‌ను కలిసిన బొమ్మసాని, గన్నే
- టీడీపీని వీడేది లేదని స్పష్టీకరణ



తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వైసీపీ ఎమ్మెల్యే, నేతలతో కలిసి వెళ్తున్న ఎంపీ కేశినేని నాని

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : తన మాటతీరు, నిర్ణయాలతో వివాదాస్పదంగా మారిన ఎంపీ కేశినేని నాని చివరకు ఒంటరిగానే మిగిలారు. బుధవారం టీడీపీని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్న ఆయన వెంట తన అనుకున్న వారెవరూ అడుగులు వేయలేదు. ఎంపీ నానికి అనుచరులుగా ముద్రపడిన పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ఎంఎస్ బేగ్, మైలవరం నియోజకవర్గానికి చెందిన బొమ్మసాని సుబ్బారావు, గన్నే ప్రసాద్ తదితరులు ఆయన వెంట కలిసి నడవలేదు. నాని కూడా వీరికి ఫోన్ చేసి తనతో పాటు వైసీపీలోకి రావాల్సిందిగా ఆహ్వానించారు. కానీ, బుధవారం అందుకు భిన్నమైన పరిస్థితి కనిపించింది. పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు డ్రైవ్ చేస్తుండగా, నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు కారులో నాని సీఎం క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. వెనుక సీటులో దేవినేని అవినాశ్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ మాత్రమే సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. అదే సమయంలో ఎంఎస్ బేగ్.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడిని కలిసి తాను పార్టీలోనే కొనసాగుతానని చెప్పగా, బొమ్మసాని, గన్నే ప్రసాద్.. లోకేశ్‌ను కలిసి తాము పార్టీ వీడేది లేదని స్పష్టం చేయడం గమనార్హం.

షరతులతో..

వైసీపీలో చేరేందుకు నాని కొన్ని షరతులు పెట్టినట్టు చెబుతున్నారు. విజయవాడ ఎంపీ టికెట్ ఇవ్వడంతో పాటు ఆర్థికంగానూ తోడ్పాటు అందించాలని, తిరువూరు అసెంబ్లీ స్థానం నుంచి నల్లగట్ల స్వామిదాసుకు అవకాశం కల్పించాలని కోరినట్లు సమాచారం. దీనికి వైసీపీ పెద్దలు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది.

ఎట్టకేలకు అభ్యర్థి దొరికాడు

విజయవాడ ఎంపీ అభ్యర్థి కోసం వైసీపీ చేస్తున్న అన్వేషణ కొలిక్కి వచ్చింది. మరోవైపు ఎక్కడ ఎంపీ టికెట్‌ను బలవంతంగా అంటగడతారా.. అని ఆందోళనకు గురైన పెడన ఎమ్మెల్యే మంత్రి జోగి రమేశ్, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తాజా పరిణామాలతో ఊపిరి పీల్చుకున్నారు. ఎంపీ అభ్యర్థి కోసం పార్టీ పెద్దలు కొంతకాలంగా అన్వేషిస్తున్నారు. 2014లో కోనేరు ప్రసాద్, 2019 ఎన్నికల్లో పొట్లూరి వరప్రసాద్ (పీవీపీ) వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. కోనేరు ప్రసాద్ ఇటీవల మరణించారు. పీవీపీ వైసీపీకి దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో పెడన ఎమ్మెల్యే జోగి రమేశ్‌కు కానీ, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌కు కానీ ఎంపీ స్థానం అంటగట్టే ప్రయత్నాలు చేశారు. వారిద్దరూ విముఖత చూపడంతో కొత్త అభ్యర్థి కోసం అన్వేషణ ప్రారంభించారు. అనూహ్యంగా కేశినేని నాని టీడీపీ వీడటంతో వైసీపీకి ఎంపీ అభ్యర్థి దొరికినట్లయింది. అయితే, నాని కొంతకాలంగా వైసీపీ నాయకులతో టచ్‌లో ఉంటూ వచ్చారు. 2019 ఎన్నికల తర్వాత వైసీపీ దూకుడు చూసి, టీడీపీ ఇక కోలుకోదన్న భావనలో ఉన్న నాని పార్టీ వీడాలన్న నిర్ణయానికి వచ్చి, తన నియోజకవర్గ పరిధిలో వైసీపీ ఎమ్మెల్యేలతో సన్నిహితంగా మెలగడం ప్రారంభించారు. అయితే, ఏడాదిగా శరవేగంగా మారిన రాజకీయ పరిణామాలతో ప్రజలు మళ్లీ టీడీపీ వైపు మొగ్గు చూపుతుండటంతో పునరాలోచనలో పడ్డారు. అయితే, జరగాల్సిన నష్టం జరిగిపోవడంతో గత్యంతరం లేని స్థితిలో టీడీపీ నుంచి బయటకొచ్చారు. తొలుత బీజేపీలో చేరతారని ప్రచారం జరిగినా చివరికి వైసీపీ పంచన చేరారు.

కేశినేని నాని ఫొటో తొలగింపు

కంచికచర్ల రూరల్, జనవరి 10 : ఎంపీ కేశినేని నాని వైసీపీ తీర్థం పుచ్చుకోవడంపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధినేత చంద్రబాబు, లోకేశ్‌పై నాని చేసిన వ్యాఖ్యలకు కడుపుమండిన ఓ కార్యకర్త కంచికచర్ల టీడీపీ కార్యాలయం వద్ద ఫ్లెక్సీలో నాని ఫొటో కట్ చేసి నిరసన తెలిపాడు.





టైరు పేలి..

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

గుడివాడ రోడ్డులో భారీ గోతులే కారణం

- త్రుటిలో తప్పిన ప్రమాదం
- ఎమ్మెల్యే కొడాలికి ప్రయాణికుల శాపనార్థాలు

-6లో..

కూలిన బతుకులు

- రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి
- ఒకే కుటుంబానికి చెందిన బడుగు జీవులు
- ఏ.కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో ఘటన

ఎ.కొండూరు, జనవరి 10 : బతుకుతెరువు కోసం వచ్చారు. చిన్నాచితకా పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. అలాంటి ముగ్గురు బడుగుల జీవితాలు ఓ రోడ్డు ప్రమాదంతో ముగిసిపోయాయి. విజయవాడ-జగదల్‌పూర్ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ఒకే కుటుంబానికి చెందినవారు మృతిచెందారు. ఈ ఘటన ఏ.కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో జరిగింది. తిరువూరు సీఐ అబ్దుల్ నబీ తెలిపిన వివరాల ప్రకారం చిత్తూరు జిల్లా మదనపల్లెకు చెందిన షేక్ హుస్సేన్‌బీ (55), నాగుల్‌మీరా (30), నాగుల్‌మీరా (23) బతుకు తెరువు కోసం గంపలగూడెం మండలం వినగడప గ్రామంలో నివాసముంటున్నారు. ఇద్దరు నాగుల్‌మీరాలు స్థానిక తోటమూల సెంటర్‌లో టీ స్టాల్, బేకరీలో పనిచేస్తున్నారు. నాగుల్‌మీరా భార్య.. మదనపల్లెలో ఉండగా, ఆమెను చూసేందుకు తల్లి హుస్సేన్‌బీని విజయవాడ రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కించేందుకు బైకుపై ముగ్గురు బయల్దేరారు. బుధవారం రాత్రి 9 గంటల సమయంలో ఎ.కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామ సమీపంలో మైలవరం వైపు నుంచి యాష్ లోడుతో వెళ్తున్న టిప్పర్ ఎదురుగా వస్తున్న వీరి బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో హుస్సేన్‌బీ 10 మీటర్లు దూరం ఎగిరిపడి మృతిచెందగా, ఇద్దరు నాగుల్‌మీరాలు అక్కడిక్కడే మృతిచెందారు. సమాచారం మేరకు తిరువూరు సీఐ అబ్దుల్ నబీ, ఎస్సై అంకారావు ఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్‌ను తొలగించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై అంకారావు తెలిపారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన

తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించినదని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీత/హామీదార్లను కోరుతూ రుణగ్రహీత/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీత/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంకుకు తప్పనిసరి అయింది మరియు షెడ్యూల్‌లో అక్షిలో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు ఎటువంటి అవలంబన లేని ప్రాతిపదికన తేది: **22 జనవరి, 2024న మ.12.30గం. నుండి మ.3.30 గం.వరకు** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు

క్రమ.	బ్రాంచ్ పేరు	రుణ ఖాతా నం	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీసు తేది	స్థూల బరువు	నికర బరువు
1	కైకలూరు KIK AP	xxxxxxxxxxxx0890	జయమంగళ విలాసూరుడు	419003	15-అక్టోబర్-23	118.8	109
2	పరిటాల (USB) KRI AP	xxxxxxxxxxxx2360	మద్దినేని మనోజ్ కుమార్	96431.58	25-అక్టోబర్-23	23.9	23.7
3	మచిలీపట్నం AP	xxxxxxxxxxxx2124	దారం వీర వెంకట రామారావు	115573	25-అక్టోబర్-23	32.3	30
4	విజయవాడ AP	xxxxxxxxxxxx0933	అమ్మిశెట్టి కిషోర్‌బాబు	355709.49	25-ఆగస్టు-23	97.7	93
5	విజయవాడ AP	xxxxxxxxxxxx7175	అమ్మిశెట్టి కిషోర్‌బాబు	289768	25-ఆగస్టు-23	80.7	75.7
6	భవానీపురం VI VIJ AP	xxxxxxxxxxxx4982	కె చంద్ర కిరణ్	403324	28-డిసెంబరు-23	112.8	104

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్పు చేయు/ఖాతాను తొలగించు హక్కు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కలిగియున్నది. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్) **మ.12.30 గం. నుండి మ.3.30 గం.** (సమయం) వరకు నిర్వహించబడుతుంది. సవివరమైన నియమనిబంధనల కొరకు ఇవి ఇవ్వబడిన వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్)కు లాగాన్ చేయగలరు.

ప్రదేశం : కృష్ణ జిల్లా

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్



మైలవరంలో గంగిరెద్దుకు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు

బసవన్నా.. మా గోడు వినవా!

» గంగిరెద్దుకు అంగన్వాడీల వినతిపత్రం

మైలవరం, జనవరి 10 : తమ డిమాండ్ల సాధన కోసం సమ్మెలో ఉన్న అంగన్వాడీలు బుధవారం గంగిరెద్దుకు వినతిపత్రం ఇచ్చి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈసందర్భంగా సీఐటీయూ నేత సీహెచ్ సుధాకర్ మాట్లాడుతూ, నెల రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు. ఇందుకు తగిన మూల్యం తప్పదన్నారు. కార్యక్రమంలో కె.బాలకృష్ణ, పుష్పకుమారి, శారద, బుల్లెమ్మ, రబ్బాని, మాణిక్యం, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు నోటీసులు..



మోపిదేవి: సమ్మె బాటలో ఉన్న అంగన్వాడీ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మాలో భాగంగా రెవెన్యూ ఉద్యోగుల ద్వారా నోటీసులు ఇస్తున్నారు. బుధవారం మండలంలోని 30 అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వీఆర్వో, సచివాలయ మహిళా ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి నోటీసులు ఇస్తున్నారు. ఉద్యోగుల ఇళ్లకు, కార్యాలయాలకు నోటీసులు అంటించి స్థానిక కుటుంబాలతో సంతకాలు తీసుకుంటున్నారు.



కేంద్ర మంత్రికి వినతి..

మోపిదేవి : సమ్మె బాట పట్టిన అంగన్వాడీ ఉద్యోగులు బుధవారం కేంద్ర మంత్రి శ్రీపాద యశో నాయక్‌ను చిరువోలులో కలిసి వినతిపత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులు, గర్భిణీల కోసం వేల కోట్ల రూపాయలు వెచ్చించి చేపట్టిన అంగన్వాడీ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసినట్టు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేశారు.



నందిగామలో ఉరితాళ్లకు వెలాడుతూ..

నందిగామ: ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ముఖ్యమంత్రి జగన్ తమకు ఉరి వేస్తున్నాడంటూ అంగన్వాడీ కార్యకర్తలు వినూత్న నిరసన తెలిపారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మెడకు ఉరితాడు బిగించి వినూత్న నిరసన తెలిపారు. ఈసందర్భంగా కటారపు గోపాల్ మాట్లాడుతూ, జగన్ పాలనలో అంగన్వాడీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



విజయవాడ దీక్షా శిబిరంలో అంగన్వాడీ కార్యకర్తలు, వేదికపై పలు సంఘాల ప్రతినిధులు

బెదిరింపులకు భయపడం

» అంగన్వాడీల సంఘం ప్రతినిధులు » 30వ రోజుకు సమ్మె » శిబిరంలోనే వంటా వార్పు

మచిలీపట్నం టౌన్, జనవరి 10 : జీతాలు పెంచాలంటూ నెలరోజులుగా సమ్మె నిర్వహిస్తున్నా ప్రభుత్వంలో చలనంలేదని అంగన్వాడీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మచిలీపట్నం ధర్నాచౌక్ వద్ద కార్యకర్తలు రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. శిబిరంలోనే వంటా వార్పు నిర్వహించి రాత్రిళ్లు అక్కడే నిద్రిస్తూ ఉద్యమం కొనసాగిస్తున్నారు. అరెస్టులు చేసినా ఎస్మా విధించి నోటీసులు ఇచ్చినా ఆందోళన కొనసాగిస్తున్నామని సంఘ నాయకులు ఎ.రమాదేవి, రిజీనారాణి మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, అనంతర పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు.





● **22వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె**

జీతాలు పెంచాలంటూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 22వ రోజుకు చేరింది. మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద రిలే దీక్షా శిబిరంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు పి.పోతురాజు, ఉపాధ్యక్షుడు రాజేష్‌బాబు తదితరులు మాట్లాడారు. ప్రభుత్వం నోటీసులు ఇచ్చినా బెదిరేది లేదన్నారు. ఎన్నికల సమయంలో జగన్ ఉద్యోగులకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

● **కొనసాగిన న్యాయవాదుల సమ్మె**

ప్రజా హక్కులను కాలరాసే ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలంటూ న్యాయవాదులు చేస్తున్న సమ్మె కొనసాగింది. జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు ప్రభుత్వ మొండి వైఖరి పట్ల నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు తుంగల హరిబాబు, కార్యదర్శి కొట్టి రఘురాం తదితరులు మాట్లాడారు. ప్రజల హక్కులను కాలరాసే నూతన భూహక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం భూహక్కు చట్టం రద్దు చేసేవరకు ఆందోళన కొనసాగిస్తామని బార్ అసోసియేషన్ నాయకులు తెలిపారు.

అప్రజాస్వామిక ఎస్మాను ఉపసంహరించాలి

» ఏఆర్ సింధు

ధర్నాచౌక్, జనవరి 10 : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి గత నెల రోజులుగా ఉద్యమిస్తున్న అంగన్వాడీలపై అప్రజాస్వామికంగా ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఫెడరేషన్ అఖిల భారత ప్రధానకార్యదర్శి ఏఆర్ సింధు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ ధర్నాచౌక్‌లో అంగన్వాడీల రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆమె బుధవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పుమేరకు గ్రాట్యుటీ అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రికి లేఖ రాయడం జరిగిందన్నారు. అంగన్వాడీలు గౌరవ వేతనం కాదు కనీస వేతనం చెల్లించాలన్నారు. కార్మిక హక్కులను కాలరాసే చర్యలను మానుకోవాలని పలువురు వక్తలు హితవు పలికారు. కార్మిక వ్యతిరేక చర్యలు మానుకోకుంటే ప్రతిఘటించడం, పోరాడటం కార్మికులకు అనివార్యమన్నారు. దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు, నరసింహారావు, ముజఫర్ అహ్మద్, జి.బేబీరాణి, పి.రోజా, ఎంవీ.సుధాకర్, విద్యార్థి సంఘాల నేతలు ప్రసన్నకుమార్, సోమేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.



సీఐటీయూ నేతను జీపులోకి ఎక్కిస్తున్న పోలీసులు

సచివాలయ సిబ్బందితో పారిశుధ్య పనులు!

» అడ్డుకున్న మున్సిపల్ కార్మికులు.. ఉద్రిక్తత

తిరువూరు : ఫ్యాక్టరీ సెంటర్‌లో మునిసిపల్ కమిషనర్ వార్డు సచివాలయ సిబ్బందిచేత పారిశుధ్య పనులు చేయిస్తుండగా సమ్మెలో ఉన్న మునిసిపల్ కార్మికులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. బుధవారం కమిషనర్ బాలకృష్ణ, వార్డు సచివాలయ సిబ్బంది ఫ్యాక్టరీ సెంటర్ సమీపంలో ప్రైవేటు వాహనంలో చెత్తను తరస్తుండగా సమాచారం అందుకున్న పారిశుధ్య కార్మికులు అడ్డుకున్నారు. సమ్మెపై ఒక వైపు చర్చలు జరుగుతుంటే, ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులతో పనులు ఎందుకు చేయిస్తున్నారని కార్మికులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, మునిసిపల్ కమిషనర్‌కు మధ్య వాగ్వివాదం జరిగింది. స్వచ్ఛందంగా పనిచేసే హక్కు తనకు ఉందని అడ్డుకోవడానికి మీరెవరని కమిషనర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమాచారంతో అక్కడకు వచ్చిన ఎస్సై పద్మారావు సీఐటీయూ నాయకుడ్ని బలవంతంగా జీపులోకి ఎక్కించి పారిశుధ్య కార్మికుల్ని పంపించివేశారు. అనంతరం కార్మికులు మునిసిపల్ కార్యాలయం వద్ద దీక్షను కొనసాగించారు. కార్మికుల దీక్షకు ఆమ్‌ఆద్మీ పార్టీ నేతలు సంఘీభావం ప్రకటించటమేకాక కార్మికులకు భోజనాలు అందజేశారు.



పారిశుధ్య కార్మికుల సమ్మెకు ఆమ్ ఆద్మీ సంఘీభావం

బీజేపీని ఓడించేందుకు ఐక్యంగా కలిసి రావాలి

» వడ్డే శోభనాద్రీశ్వరరావు



మాట్లాడుతున్న వడ్డే , రైతుసంఘం ప్రతినిధులు

ఉంగుటూరు, జనవరి 10 : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగ హక్కులను కాలరాసేందుకు పూనుకుందని, ప్రభుత్వరంగ సంస్థలు, ప్రజాసంపదను కార్పొరేట్లకు కారుచౌకగా దోచిపెడుతూ, రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తోందని భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక, రాష్ట్ర కమిటీ కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు విమర్శించారు. మోదీ నేతృత్వంలోని బీజేపీని, దానికి మద్దతిస్తున్న రాష్ట్రంలోని పార్టీలను రాబోయే ఎన్నికల్లో ఓడించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. బుధవారం మండలంలోని మానికొండలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వస్తే.. విభజన హామీలు ఒక్కటికూడా అమలుచేయకుండా, రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. హక్కులను హరిస్తూ, సామాన్య ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తున్న మతోన్మాద బీజేపీని, దానికి మద్దతిచ్చే పార్టీలను ఓడించాలని పిలుపు నిస్తూ ఈనెల 12 శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో భారీ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సదస్సులో సంయుక్త్ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు(ఎస్‌కేఎం)రాకేశ్ తికాయత్, సీఐటీయూ జాతీయ అధ్యక్షురాలు హేమలత, ఏఐటీయూసీ జాతీయనాయకురాలు వహిదా నిజాం, ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు, నటుడు నారాయణమూర్తి, ప్రముఖ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ జేడీ శీలం, సీపీఎం అగ్ర నేత బీవీ రాఘవులు, సీపీఐ జాతీయకార్యదర్శి, మాజీ ఎంపీ అజీజ్ పాషా, సీపీఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పి.రామకృష్ణ, ఏపీ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే రైతులు, కార్మికులు, ఉద్యోగులు, యువజన, విద్యార్థిసంఘాలు, మేధావులు, ప్రజాసమస్యలపై స్పందించే నాయకులందరూ పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వడ్డే విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కృష్ణాజిల్లా రైతుసంఘం గౌరవాధ్యక్షుడు వెలగపూడి అజాద్, భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక, రాష్ట్రకమిటీ సభ్యులు అన్నే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావేదికలో రికార్డులు పరిశీలిస్తున్న డ్వామా పీడీ సూర్యనారాయణ

తీరుమారని ఉపాధి సిబ్బంది

» కూలీల సంతకాలు లేకుండా బిల్లుల చెల్లింపు

తోట్లవల్లూరు, జనవరి 10 : పని చేసిన కూలీల సంతకాలు, వేలిముద్రలు లేకుండా ఉపాధిహామి బిల్లుల చెల్లింపు జరిగినట్టు మండలస్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదికలో తేలింది. మండల పరిషత్ కార్యాలయంలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకు రూ 4.34 కోట్లతో జరిగిన 886 పనులపై బుధవారం మండలస్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిపిన సమీక్షలో రూ.56,778లను కూలీలకు సంబంధం లేకుండా వారిపేరున చెల్లింపులు జరిపినట్టు తేల్చారు. దీంతో ఆ మొత్తాన్ని సిబ్బంది నుంచి రికవరి చేయాలని, అక్రమాలకు పాల్పడినందుకు సిబ్బందికి రూ.5,300 జరిమానా విధిస్తున్నట్టు సూర్యనారాయణ స్పష్టం చేశారు. ఎక్కువగా భద్రిరాజుపాలెం, ఐలూరు గ్రామాల్లో అక్రమాలకు పాల్పడినట్టు గుర్తించారు. తప్పులు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కూలీల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో టి.స్వర్ణలత, డ్వామా ఏవో ఎ.నాగమల్లేశ్వరరావు, విజిలెన్స్ అసిస్టెంట్ ఆఫీసర్ వి.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

బలమైన ఆర్థిక శక్తిగా భారత్ అడుగులు

» కేంద్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీపాద యశో నాయక్ వెల్లడి

పామర్రు/కోడూరు, జనవరి 10 : భారతదేశాన్ని 2047 నాటికి ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తిగా నిలిపేందుకు ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణల దిశగా అడుగులు వేస్తోందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీపాదయశోనాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జరిగిన 'వికసిత్ భారత్' సంకల్ప యాత్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారతకు ప్రధాని మోదీ స్పష్టమైన ఆలోచనతో ముందుకు సాగుతున్నారన్నారు. ప్రజా సంక్షేమానికి మరెన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్టు వెల్లడించారు. భారత్‌ను వికసిత్ దేశంగా అభివృద్ధిచేసేందుకు కలిసి అడుగులు వేద్దాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ, వికసిత్ భారత్ సంకల్పయాత్రద్వారా ప్రజల్లో చైతన్యం నింపడం కోసం గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం లబ్ధిదారులకు పీఎం ఉజ్వల్ యోజనగ్యాస్ కనెక్షన్లు, హెల్త్‌కార్డులు, ఇతరవ్యవసాయ పరికరాలను అందజేశారు.



స్టాల్‌లో ఉత్పత్తులను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి

కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

కోడూరులోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించిన 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వాణి, డీపీవో నాగేశ్వర నాయక్, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, సర్పంచ్ వెన్నా షైని, బీజేపీ నాయకులు, మహిళా సమాఖ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల ఇక్కట్లు ..

కోడూరు మండలంలో కేంద్ర మంత్రి పర్యటన సందర్భంగా బహిరంగ సభకు డ్వాక్రా మహిళలను వెలుగు సమైఖ్య సిబ్బంది బలవంతంగా ప్రత్యేక వాహనాల ద్వారా తరలించారు. అవనిగడ్డ నుంచి కోడూరు ప్రధాన రహదారి మీదుగా రావాల్సిన కేంద్ర మంత్రిని పరిశీలనకు నోచుకోని విధంగా నాగాయలంక మీదుగా కోడూరు వచ్చే విధంగా జిల్లా ఉన్నతస్థాయి అధికారులు తీసుకురావటంతో మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారి సమస్యను కనీసం కేంద్ర మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లే ప్రయత్నం కూడా అధికారులు చేయకపోవటంతో అధికారుల తీరుపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సభ నుంచి మహిళలు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు.

వ్యయం, కాలుష్యం తగ్గించేందుకు కృషి

మోపిదేవి : భారతదేశంలో విస్తారమైన సముద్ర తీరాన్ని సద్వినియోగం చేసుకుని రవాణా వ్యయం, కాలుష్యం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కేంద్ర మంత్రి శ్రీపాద యశోనాయక్ తెలిపారు. బుధవారం కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా మోపిదేవి మండలంలోని చిరువోలులో ఆయన మీడియాతో మాట్లాడారు. జల రవాణా పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సాగర మాల ప్రాజెక్టు చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 802 ప్రాజెక్టుల్లో ఇప్పటి వరకు 274 పూర్తైనట్టు తెలిపారు.

వ్యాపారంలో నష్టాల వల్లే ఆస్తులు అమ్ముకున్నాడు

» చంద్రబాబుకు, టీడీపీకి ఆపాదించడం ఎంపీ నాని దిగజారుడు తనమే

» దేవినేని ఉమామహేశ్వరరావు



విద్యాధరపురం, జనవరి 10 : విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) తన ట్రావెల్స్ వ్యాపారంలో నష్టం రావడం వల్లే ఆస్తులు అమ్ముకున్నారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంపీ నాని తన వ్యాపారంలో వచ్చిన నష్టాల నుంచి బయటపడటానికే ఆస్తులు అమ్ముకున్నారని తెలిపారు. పదవి కోసం దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. నిన్న, మొన్నటి వరకు జగన్‌రెడ్డి దుర్మార్గుడిలా కనిపించిన నానికి ఇప్పుడు సన్మార్గుడు ఎలా అయ్యాడని ప్రశ్నించారు. అమరావతి రైతులను కించపరచడమేమిటని మండిపడ్డారు. జగన్‌రెడ్డి కళ్లలో ఆనందం కోసం ఎంపీ నాని చంద్రబాబు, లోకేశ్‌లపై విమర్శలు చేస్తున్నారన్నారు. తామంతా పార్టీ కోసం మౌనంగా అవమానాలు భరిస్తే నాని మాత్రం ప్రోటోకాల్ పిచ్చితో ఇష్టానుసారంగా ప్రవర్తించాడన్నారు. లోకేశ్ పాదయాత్రతో యువతలో చైతన్యం వచ్చిందని రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ సభలకు యువత కదలివస్తుంటే ఎంపీ నానికి కనిపించడంలేదా అని ప్రశ్నించారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల నాయకులు ఎంపీ నోటి దురుసుతనం వల్లే దూరంగా ఉంటున్నారన్నారు. ఎంపీ ఏకపక్షంగా తన కుమార్తెను విజయవాడ మేయర్ అభ్యర్థినిగా ప్రకటించుకున్నా, ఆయనకు రెండుసార్లు ఎంపీ సీటు ఇచ్చినా టీడీపీ నాయకులు ఏమీ అనలేదన్నారు. 2019 ఎన్నికల్లో ఎంపీ గెలుపుకోసం అభ్యర్థులు పార్టీ డబ్బు ఖర్చు పెట్టారు తప్ప నాని ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదన్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థితో కుమ్మక్కయి, నాని అహంకారంతో మాట్లాడినా చంద్రబాబుపై ఉన్న గౌరవంతో సర్దుకుపోయామన్నారు. దుర్గమ్మ సన్నిధిలో నాని చేసిన వ్యాఖ్యలు ఆయనకే శాపంగా మారాయన్నారు. విజయవాడ, ఉమ్మడి కృష్ణాజిల్లా అభివృద్ధికి చంద్రబాబు వందల కోట్లు కేటాయించారని తెలిపారు. నాని విజయవాడ అభివృద్ధి కోసం జగన్‌రెడ్డితో మాట్లాడి రూపాయి కూడా ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు.



చెస్ పోటీల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న కిలారు, రాజీవ్

14న రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

విజయవాడ స్పోర్ట్సు : నగరంలోని ఫన్‌టైమ్స్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో సంక్రాంతి పండగ సందర్భంగా ఈనెల 14న రాష్ట్రస్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఫన్‌టైమ్స్ కార్యదర్శి కిలారు వెంకట శివాజీ, ది విజయవాడ చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ అక్బర్ పాషా, మండుల రాజీవ్‌లు తెలిపారు. పోటీలకు సంబంధించిన బ్రోచర్లను బుధవారం వారు ఆవిష్కరించారు. రూ.70వేల నగదు ప్రోత్సాహకంతో పాటు ట్రోఫీలు, మెడల్స్‌ను సర్టిఫికెట్లను ప్రదానం చేస్తామన్నారు. పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారులు వస్తున్నారన్నారు. వివరాలకు 9030308811 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

టైరు పేలి.. అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

» గుడివాడ రోడ్డులో భారీ గోతులే కారణం

» తృటిలో తప్పిన ప్రమాదం

» ఎమ్మెల్యే కొడాలికి ప్రయాణికుల శాపనార్థాలు



పేలిన బస్సు టైరు

ఉంగుటూరు, జనవరి 10 : పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నుంచి విజయవాడ వస్తున్న ఆర్టీసీ బస్సుకు పెనుప్రమాదం తప్పింది. గుడివాడ దాటాక భయంకరమైన గోతుల రోడ్డు కారణంగా టైరు పేలటంతో అదుపు తప్పిన బస్సు పక్కనే వున్న గోతిలో దిగబడటంతో ప్రయాణికులు ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకున్నారు. భీమవరం నుంచి వయా మానికొండ మీదుగా సమారు 40 మంది ప్రయాణికులతో ఆల్ట్రా డీలక్స్ బస్సు బుధవారం మధ్యాహ్నం విజయవాడ బయల్దేరింది. మానికొండ సెంటర్ దాటి జడ్పీ హైస్కూల్ సమీపంలోకి రాగానే ఒక్కసారిగా పెద్ద శబ్దంతో బస్సు టైరు పేలి అదుపు తప్పింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రయాణికులు హాహాకారాలు చేశారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించటంతో బస్సు రోడ్డు పక్కనే వున్న పెద్ద గుంతలో దిగబడి పక్కకు ఒరిగింది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. ఆ సమాయంలో ఎదురుగా ఏదైనా వాహనం వచ్చివుంటే ఘోర ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు చెబుతున్నారు. గోతులమయమైన రోడ్డును చూపి ప్రయాణికులు స్థానిక ఎమ్మెల్యే కొడాలి నానికి తమదైన శైలిలో శపనార్థాలు పెట్టారు.

30 రోజుల అంగన్‌వాడీ

(5వ పేజీ తరువాయి)

ఫలితం లేకపోవడంతో సమ్మె కొనసాగుతూనే ఉంది.

డిసెంబరు 7న నోటీసులు, 12 నుంచి సమ్మె

తెలంగాణాలో కంటే వెయ్యి రూపాయలు అధికంగా అంగన్వాడీలకు జీతం ఇస్తానని 2019 పాదయాత్ర సమయంలో వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ఐదేళ్లలో తెలంగాణాల్లో అంగన్వాడీల జీతం రూ.13,650కు చేరింది. ఇక్కడ మాత్రం రూ.11,500 ఇస్తున్నారు. తెలంగాణాలో కన్నా వెయ్యి రూపాయలు అధికంగా జీతం పెంచి ఇవ్వాలని, లేదా సమాన పనికి సమాన వేతనమని సుప్రీంకోర్టు సూచించిన విధంగా రూ.26 వేలు ఇవ్వాలని కోరుతూ గతనెల 7వ తేదీన అంగన్వాడీలు సమ్మె నోటీసు ఇచ్చారు. ప్రభుత్వం అంగీకరించకపోవడంతో 12వ తేదీ నుంచి సమ్మెకు దిగారు.

షోకాజ్ నోటీసులతో భయపెట్టే యత్నం

అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారుల ద్వారా షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారు. మచిలీపట్నంలో ఈ తరహా నోటీసులు ఇంకా జారీ చేయకున్నా, బంటుమిల్లి, మోపిదేవి తదితర ప్రాంతాల్లోని వారికి అందుతున్నాయి. ఉద్యోగ నియమ, నిబంధనల ఉల్లంఘన, తగు క్రమశిక్షణా చర్యలు తీసుకోకుండా ఉండటానికి సంజాయిషీని సమర్పించాలని నోటీసుల్లో పేర్కొంటున్నారు.

వివిధ రూపాల్లో నిరసనలు

అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు నెల రోజులుగా వివిధ రూపాల్లో తమ నిరసనను తెలియజేస్తున్నారు. రిలే దీక్షలతో పాటు శాసనసభ్యులు, మంత్రుల ఇళ్ల ముట్టడి, పొర్లుదండాలు, ఉరేసుకున్నట్టుగా చూపడం, కలెక్టర్, ఇతర జిల్లా అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించడం, తహసీల్దార్ కార్యాలయాలు, కలెక్టరేట్ ఎదుట ధర్నాలు, వంటావార్పు, అంబేడ్కర్ విగ్రహాలకు వినతులు సమర్పించడం తదితర రూపాల్లో తమ నిరసనను తెలియజేస్తూనే ఉన్నారు. కాగా, ఈనెల 5వ తేదీ లోపు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు విధుల్లో చేరకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్, జేసీల ద్వారా ఇటీవల హెచ్చరికలు జారీ చేశారు. సమ్మె ప్రారంభం రోజుల్లో అయితే, మూసి ఉన్న అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులకొట్టి మరీ తెరిచారు. అయినా వెనకడుగు వేయకుండా అంగన్వాడీలు సమ్మె కొనసాగిస్తున్నారు.

నిలిచిన పోషకాహారం పంపిణీ

రెండు జిల్లాల్లోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆరు నెలల నుంచి ఏడాదిలోపు వయసున్న చిన్నారులకు, 3 నుంచి 6ఏళ్లలోపు బాలలకు పోషకాహారం అందించాల్సి ఉంది. అంగన్వాడీలు విధులకు హాజరుకాకపోవడంతో ఈ బాధ్యతలను సచివాలయ సిబ్బందికి అప్పగించారు. వారు పోషకాహార కిట్లను నామమాత్రంగా పంపిణీ చేస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు ఇచ్చే పోషకాహారం పంపిణీ కార్యక్రమం కూడా దాదాపుగా నిలిచిపోయింది.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	90, 97, 107
చికెన్ విత్ స్కిన్	174
చికెన్ స్కిన్‌లెస్	184



నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.65

ధాన్యం సొమ్ము చెల్లించాలి: దేవినేని రాజా

కంకిపాడు, జనవరి 10 : ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించిన ధాన్యంకు బిల్లులు పడక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం ధాన్యం సొమ్ము చెల్లించాలని మాజీ ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. స్థానిక విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ, ఖరీఫ్‌లో వరి ధాన్యం విక్రయించిన రైతులకు రెండు నెలలు అవుతున్నా నేటికి ప్రభుత్వం బిల్లులు వేయకపోవడం దురదృష్టకరమన్నారు. రబీలో వరి, మినుము, మొక్కజొన్న సాగు చేసేందుకు అవసరమైన డబ్బులు లేక రైతులు అప్పులపాలు అవుతున్నారన్నారు. ఖరీఫ్‌లో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలోనూ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ పందిపాటి ఇందిర, షేక్ షకార్, పార్టీ నాయకులు చెల్లి సంగీతరావు, సుధాకర్ పాల్గొన్నారు.

నున్నలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

విజయవాడ రూరల్, జనవరి 10 : నున్నలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ, ఎంపీపీలు సువర్ణరాజు, చెన్ను ప్రసన్నకుమారి హాజరయ్యారు. గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మైక్రో వాటర్ ప్లాంట్, రూ. 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటూరి సరళ, పంచాయతీ కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి హుండీ
ఆదాయం రూ.9.85 లక్షలు



కానుకల సొమ్ము లెక్కిస్తున్న సిబ్బంది

హనుమాన్‌జంక్షన్, జనవరి 10 : స్థానిక అభయాంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. గడిచిన 69 రోజులకు గాను హుండీలో రూ. 9,85,505 ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. ఏలూరు గ్రూప్ దేవస్థానాల ఈవో రామాంజ నేయులు పర్యవేక్షణలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎన్.నాగభూషణం, ట్రస్ట్ బోర్డు సభ్యులు పలు సేవా సమితి సభ్యులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో వైసీపీ అక్రమాలపై
ఎన్నికల సంఘం ఉక్కుపాదం

మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్



పెనమలూరులో జరిగిన కార్యక్రమంలో బోడె ప్రసాద్ తదితరులు

పెనమలూరు, జనవరి 10 : ఓటర్ల జాబితాలో అక్రమాలపై ఎన్నికల సంఘం ఉక్కుపాదం మోపాలని, ఎన్నికల సంఘాన్నే మోసం చేసే స్థితిలో వైసీపీ నాయకులు ఉండటం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పెనమలూరు ప్రియ కంపెనీ కాల్వ కట్టపై జరిగిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో తనయుడు బోడె వెంకట్రాంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఎన్నికల జాబితాల్లో వెలుగు చూస్తున్న అక్రమాలపై వచ్చిన లక్షలాది ఫిర్యాదుల మేరకు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు రాష్ట్ర పర్యటనకు వచ్చారంటేనే రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర అధికారులు జగన్‌రెడ్డికి వత్తాసు పలుకుతూ ఎన్నికల జాబితాల్లో జరుగుతున్న అక్రమాలకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి చట్టాన్ని, న్యాయాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఆయన వెంట టీడీపీ సీనియర్ నాయకులు మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్, సంగెపు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

బోడె సతీమణి హేమ ఆధ్వర్యంలో..

తాడిగడప కార్మికనగర్ కట్ట పరిధిలోని 6, 9 డివిజన్ల పరిధిలో బోడె ప్రసాద్ సతీమణి బోడె హేమ ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఆవశ్యకతను స్థానికులకు హేమ వివరించారు. ఆమె వెంట మేడసాని రత్నకుమారి, రేఖ, నాగమణి, కనక దుర్గ, ప్రమీల, తుమ్మల రాంకుమార్ పాల్గొన్నారు.

కానూరు సనత్‌నగర్‌లో..

కుటుంబ ఆస్తులను న్యాయంగా పంచాల్సిందిగా కోరిన చెల్లికి అన్యాయం చేసిన సైకో జగన్‌రెడ్డి రాష్ట్రానికి అవసరమా అని టీడీపీ నేతలు వెలగపూడి శంకర బాబు, షేక్ బుజ్జిలు ప్రశ్నించారు. బుధవారం కానూరు సనత్‌నగర్‌లో జరిగిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొని స్థానికులతో మాట్లాడారు. సొంత కుటుంబ సభ్యులకే న్యాయం చేయలేని సైకో జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు రాగద్వేషాలకతీతంగా ఎలా న్యాయం చేస్తాడని నిలదీశారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును తిరిగి ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో రియాజ్, ఇమాం లుపాల్గొన్నారు.



కానూరులో వెలగపూడి, షేక్ బుజ్జి..

ఉయ్యూరులో..

ఉయ్యూరు : అధిక ధరలు, పెరిగిన విద్యుత్, బస్సు చార్జీల పెనుభారంతో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ నగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీరశ్రీనివాస్ అన్నారు. ఉయ్యూరు 15వ వార్డులో బుధవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమం, అభివృద్ధి పథకాలు తెలియజేసి కరపత్రా లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలుగుదేశం, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేద, బడుగు, బలహీన వర్గాలకు అమలు చేసే సంక్షేమ పథకాలు వివరించారు. నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఈడే ఆంజిబాబు, పార్టీ నాయకుడు చలపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



ఉయ్యూరు 15వ వార్డులో..

మడిచర్లలో 27 కోడి కత్తులు స్వాధీనం

హనుమాన్‌జంక్షన్, జనవరి 10 : సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు నిర్వహించకుండా ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కోడికత్తులు కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను మంగళవారం రాత్రి జంక్షన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై తిరుమలరావు తెలిపిన వివరాల ప్రకారం.. మడిచర్లలో కోడి పందాలకు విని యోగించే కత్తులను కలిగి ఉన్నట్లు సమాచారం రావడంతో గ్రామానికి చెందిన పామర్తి శ్రీనివాసరావు, గుగులోతు రేకియాలను అరెస్టు చేసి వారి వద్ద 27 కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తిరుమలరావు తెలిపారు.

సంస్కృతీ సంప్రదాయాల కలయిక సంక్రాంతి

గుణదల, జనవరి 10 : భారతదేశ సంస్కృతి సంప్రదాయాల కలయిక సంక్రాంతి అని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ పరిమి నరేంద్రబాబు తెలిపారు. నిడమానూరులోని ఢిల్లీపబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు, బోగిపళ్ల పోయడం, గొబ్బెమ్మలు పెట్టడం, గంగిరెద్దుల ఆటలు, హరిదాసు వేషధారణ, గాలిపటాలు వదలడం, భోగి మంటలు వేయడంతో పండుగ వాతావరణం నెలకొంది. విద్యతో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటేనే సంప్రదాయాల గురించి తెలుస్తుందని పరిమి నరేంద్రబాబు అన్నారు. పాఠశాల డైరెక్టర్లు కడియాల ప్రవీణ్ కుమార్, పరిమి పవన్ చంద్, అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజు, ప్రిన్సిపాల్ భువనే శ్వరన్, సంజయ్ భాటియా తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF II ADDL. JUNIOR CIVIL JUDGE :: VIJAYAWADA O.S. 1179 OF 2020

Between:
STATE BANK OF INDIA,
Benz Circle, Vijayawada .... Plaintiff
And
Kangala Kishore son of Ramarao
D.No.2-12, Sree Nagar Colony,
Gannavaram-521101 ..... Defendant

Defendant to take suit summons in the above suit filed against you, by the bank for realization of the suit amount of Rs.3,88,880/- under the loan account no. 36575336199 of your husband deceased Vaka Srinivasarao and the said suit stands posted to 22.01.2024 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 AM personally or through an advocate. Else next step follows.

// By order //
T.V.N. VASUDEVA RAO,
Advocate for Plaintiff.

జగన్‌కు సమయం లేకపోవడం సిగ్గుచేటు

అంగన్వాడీల దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్



అంగన్వాడీల దీక్షకు మద్దతు తెలుపుతున్న వైవీబీ రాజేంద్రప్రసాద్

కంకిపాడు, జనవరి 10 : అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌కు సమయం లేకపోవడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ గత నెల రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు బుధవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వైవీబీ మాట్లాడుతూ, కనీస వేతనం ఇవ్వాలని, చనిపోయిన అంగన్వాడీల కుటుంబ సభ్యులకు ఉద్యోగం, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు గ్రాట్యూటీ ఇవ్వాలని, ఎన్నికల ప్రచారంలో జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అంగన్వాడీలు డిమాండ్ చేయడం తప్పా అని ప్రశ్నించారు. నెల రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదన్నారు. ఇంతటి నిరంకుశ ముఖ్య మంత్రిని ప్రజలు ఎప్పుడూ చూడలేదన్నారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతున్న అంగన్వాడీల సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు చలవాది రాజా, గోలి వసంత్, వణుకూరు విక్రం, బొర్రా వెంకట్, అజమతుల్లా, గాజుల ఫణి, అన్నవరపు శివ పార్వతి, కె.రమేశ్, కోడెల సురేష్, రాజారాం పాల్గొన్నారు.



హోమం చేస్తున్న యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు

ముగిసిన చండీయాగం

గన్నవరం, జనవరి 10 : లోక కళ్యాణార్థం గన్నవరంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు చేస్తున్న మహాచండీయాగం వైభవంగా ముగిసింది. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని యార్లగడ్డ చండీయాగం చేపట్టారు. ఈ నెల 7 నుంచి బుధవారం వరకూ మహాచండీయాగం దిగ్విజయంగా పూర్తి చేశారు. తెల్లవారు ఝామున వెంకట్రావు, జ్ఞానేశ్వరీ దంపతులు యజ్ఞకులుగా చండీహోమం మహా సుదర్శన హోమం జరిపారు. ఉదయం యజ్ఞస్వామి దేవుళ్ల మణికంఠశర్మ ఆధ్వర్యంలో 30మంది ఋత్వికుల వేద మంత్రోచ్చారణల మధ్య పూజలను పూర్తి చేశారు. అనంతరం శాంతి కల్యాణం తెలిపారు. టీడీపీ నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, కొల్లా ఆనంద్, తగరం కిరణ్, తుల్లిమిల్లి ఝాన్సీ, బడుగు ఝాన్సీ, గూడపాటి తులసీ మోహన్, గుండపనేని ఉమావరప్రసాద్, బేతాళ ప్రమీళ రాణి పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : లోకకళ్యాణం, ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో టీడీపీ గన్నవరం ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు గన్నవరంలో నిర్వహించిన మహాచండీ యాగం, శాంతి కల్యాణంలో బుధవారం బాపులపాడు మండల టీడీపీ నేతలు పాల్గొన్నారు. పార్టీ బాపులపాడు మండల నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, వేగిరెడ్డి పాపారావు దంపతులు, వేములపల్లి శ్రీనివాసరావు, గుండపనేని ఉమావరప్ర సాద్, బేతాళ ప్రమీలారాణి, చలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన నవదిన ప్రార్థనలు



తంబి చిత్రపటం వద్ద దివ్యపూజాబలి సమర్పిస్తున్న ఫాదర్లు

ఉంగుటూరు, జనవరి 10 : కతోలిక క్రైస్తవులు చేసే దైవిక ప్రార్థనల్లో అత్యున్నతమైన దివ్యపూజాబలి పట్ల బ్రదర్ జోసఫ్ తంబికి ఎనలేని విశ్వాసమని, ప్రతిరోజూ దివ్యపూజలో భక్తిశ్రద్ధలతో పాల్గొంటూ, క్రీస్తు మరణ పునరుత్థానాలను నిండు విశ్వాసముతో ధ్యానించేవారని తంబి పుణ్యక్షేత్రం రెక్టర్ రెవ.ఫాదర్ పాలడుగు జోసఫ్ అన్నారు. పెదఅవుటపల్లిలో బ్రదర్ జోసఫ్ తంబి ఉత్సవాల సందర్భంగా క్షేత్రం ప్రాంగణంలో జరుగుతున్న నవదిన ప్రార్థనలు బుధవారం ఏడో రోజుకు చేరుకున్నాయి. జక్కంపూడి విచారణ గురువులు రెవ.ఫాదర్ నాగిపోగు జయరాజు ప్రధాన యాజకులుగా హాజరై దివ్యపూజాబలిని సమర్పించారు. ఈ ప్రార్థనల్లో విచారణ గురువులు ఫాదర్ గోపు అభిలాష్, ఫాదర్ గోపు ప్రవీణ్, ఫాదర్ జయప్రసాద్, ఫాదర్ రవి, ఫాదర్ కిషోర్, సంఘస్తులు, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనకు స్ఫూర్తి రామరాజ్యం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 10 : సనాతనధర్మానికి, పితృవాక్య పరిపాలనతో పాటు ఉన్నత మానవ లక్షణాలతో సుపరిపాలనకు స్ఫూర్తి రామరాజ్యమని ఎన్నారై తుమ్మల రాంబాబు, రాష్ట్ర సాగునీటి సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ అన్నారు. రంగన్నగూడెం రామాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ అందజేసిన శ్రీరాముని అక్షింతలను రామాలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి కలశాన్ని గ్రామంలో మేళతాళాలమధ్య ఊరేగించగా మహిళలు హారతులిచ్చారు. ప్రజలకు శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, రామాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కసుకుర్తి పద్మావతి, సునంద, పాలపర్తి వెంకటేశ్వరరావు, ఆలపాటి శ్రీదివ్య, కల్వకుంట్ల వెంకట సత్యన్నారాయణ, కొలుసు బలరాం, భవాని, కాట్రు పాపారావు, తదితరులు పాల్గొన్నారు.



మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద బుక్‌కీపర్ల నిరసన

తాడిగడప బుక్ కీపర్ల నిరసన

మచిలీపట్నం టౌన్, జనవరి 10 : తాడిగడప ప్రాంతాన్ని మునిసిపాలిటీ పరిధిలో చేర్చడం వల్ల ఐదు నెలలుగా జీతాలు అందడం లేదని బుక్ కీపర్లు జానకి, మాధవి, రాజ్యలక్ష్మి, మాధురి అన్నారు. బుధవారం కలెక్టరేట్ వద్ద బుక్‌కీపర్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డీఆర్‌డీఏ పీడీ ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు.

నిబద్ధత గల నేత గోగినేని కృష్ణబాబు

మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు



మానికొండలో కృష్ణబాబు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

ఉంగుటూరు, జనవరి 10 : మానికొండ సర్పంచ్‌గా, ఎంపీటీసీ సభ్యుడిగా, ఏఎంసీ డైరెక్టర్‌గా గ్రామాభివృద్ధిలో తనదైన ముద్ర వేసిన గోగినేని కృష్ణబాబు నిబద్ధతగల రాజకీయ నాయకుడిగా, ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, నేటి యువ నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు, మానికొండ టైగర్, దివంగత గోగినేని కృష్ణబాబు(చినబాబు)పెద్దకర్మ కార్యక్రమం ఆయన స్వగృహంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణబాబు దంపతుల చిత్రపటాలకు పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, రైతుసంఘాల నేతలు పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఉంగుటూరు, గన్నవరం మండల పార్టీ అధ్యక్షులు, ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి, జాస్తి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ దాసరి వెంకటబాలవర్ధనరావు, రావి వెంకటేశ్వరరావు, జడ్పీ మాజీ ఛైర్మన్ గద్దె అనురాధ, ఆళ్ల గోపాలకృష్ణ, కుర్రా నరేంద్ర, గుండపనేని ఉమావరప్రసాద్, కాకాని శ్రీనివాసరావు, పొట్లూరి బసవారావు, కొరివి పార్థసారథి, మండవ లక్ష్మి, కోగంటి వెంకటేశ్వరప్రసాద్, ఆళ్ల శ్రీకాంత్‌కుమార్, స్థానిక పీఏసీఎస్ ఛైర్మన్ గోగినేని వెంకటేశ్వరరావు, తదితరులు నివాళులర్పించారు.

ఏజీ అండ్ ఎస్‌జీఎస్‌లో సంక్రాంతి సంబరాలు

ఉయ్యూరు, జనవరి 10 : ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల తెలుగు, సాంస్కృతిక శాఖలు, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించారు. సుధీర్ టింబర్‌డిపో అధినేత నూకల వెంకటసాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై పల్లెలు, పట్టణాల్లో జరిగే సంక్రాంతి పండుగ విశిష్టత, సంప్రదాయాలు తెలియజేశారు. కొత్తదనానికి స్వాగతం పలికే సంక్రాంతి పండుగను తెలుగు వారు అత్యంత ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వి శ్రీరామ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్ పాల్గొని పండుగ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.

పోరంకి చిగురుపాటి శ్రీకృష్ణవేణి పాఠశాలలో..

పెనమలూరు : పోరంకి చిగురుపాటి శ్రీకృష్ణవేణి పాఠశాలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జరిగిన వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి. హరిదాసుల సంకీర్తనలు, జంగమదేవరలు, గంగిరెద్దుల నాట్యాలు, పల్లె వాతావరణాలు, చిలక జోస్యాలు, ముగ్గులు, సంప్రదాయ వేషధారణలతో విద్యార్థులు అలరించారు. డైరెక్టర్ చంద్రశేఖరరావు, ప్రిన్సిపాల్ మాధవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కంకిపాడు :
శ్రీవిజయలక్ష్మీ టాకీస్
2K 3D A/C dts



ON 11.01.2024
HANUMAN
SPECIAL SHOWS
06.30 PM
09.45 PM



ది. 11-01-2024 (ఈరోజు) సాయంత్రం 6-00 గంటల నుండి విజయవాడ : జి3రాజ్‌యువరాజ్, శైలజ, స్వర్ణమల్టీప్లెక్స్, శకుంతల లబ్బీపేట: పివిపిసినీపోలీస్, బెంజిసర్కిల్: క్యాపిటల్ సినిమాస్ వన్‌టౌన్ : సాయిరామ్‌స్క్రీన్స్, పాయకాపురం : రవీంద్రసినిమాస్, తారాస్క్రీన్స్, కానూరు : శ్రీవిజయలక్ష్మీ, పోరంకి: బాలాజీసినివిల్లా, శ్రీవెంకటకృష్ణ, కంకిపాడు : శ్రీవిజయలక్ష్మీ, మచిలీపట్నం: మినిరేవతి, గుడివాడ: భాస్కర్, నూజివీడు : ద్వారకసినిమాస్ ఇబ్రహీంపట్నం : స్వర్ణసినీమ్యాక్స్ జగ్గయ్యపేట: శ్రీఅలంకార్‌సినిమాస్‌లలో ప్రత్యేక ఫెయిడ్ ప్రీమియర్ షోలు కలవు.

రేపే విడుదల

విజయవాడ	స్వర్ణమల్టీప్లెక్స్	పోరంకి	బాలాజీసినివిల్లా
విజయవాడ	జి3 రాజ్ యువరాజ్	కంకిపాడు	శ్రీచంద్ర
విజయవాడ	ఊర్వశి INOX	ఉయ్యూరు	సాయిమహల్
విజయవాడ	మిరాజ్‌సినిమాస్	చల్లపల్లి	సాగర్
ఎంజిరోడ్	లైలా INOX	మచిలీపట్నం	మినిరేవతి
లబ్బీపేట	పివిపి సినీపోలీస్	గుడివాడ	భాస్కర్
లబ్బీపేట	పివిఆర్‌సినిమాస్	గుడివాడ	మినిబొమ్మరిల్లు
బెంజిసర్కిల్	క్యాపిటల్ సినిమాస్	నూజివీడు	ద్వారకాసినిమాస్
పటమట	LEPL INOX	ఇబ్రహీంపట్నం	స్వర్ణసినీమ్యాక్స్
అశోక్‌నగర్	పవర్‌సినిమాస్	ఇబ్రహీంపట్నం	బాలాజీవికసినియా
వన్‌టౌన్	సాయిరామ్ స్క్రీన్స్	జగ్గయ్యపేట	శ్రీఅలంకార్‌సినిమాస్
పాయకాపురం	రవీంద్రసినిమాస్		

Kanakadurga Films release

విజయవాడ	జయరామ్	ఆగిరిపల్లి	అనుడీలక్స్
విజయవాడ	స్వర్ణమల్టీప్లెక్స్	ఇబ్రహీంపట్నం	స్వర్ణసినీమ్యాక్స్
విజయవాడ	జి3రాజ్‌యువరాజ్	కంచికచర్ల	శ్రీనివాస
విజయవాడ	ఊర్వశి INOX	నందిగామ	లక్ష్మీప్రసన్న
విజయవాడ	మీరాజ్‌సినిమాస్	జగ్గయ్యపేట	శ్రీఅలంకార్‌సినిమాస్
ఎం.జి.రోడ్డు	లైలా INOX	మైలవరం	నారాయణథియేటర్
లబ్బీపేట	పివిపి సినీపోలీస్	తిరువూరు	శ్రీకృష్ణాటాకీస్
లబ్బీపేట	పివిఆర్ సినిమాస్	విస్సన్నపేట	వెంకటేశ్వర
బెంజిసర్కిల్	క్యాపిటల్ సినిమాస్		
పటమట	LEPL INOX		
అశోక్‌నగర్	పవర్1 సినీపోలీస్		
వన్‌టౌన్	సాయిరామ్‌స్క్రీన్స్		
పాయకాపురం	తారాస్క్రీన్స్		
కంకిపాడు	శ్రీరామచంద్ర		
ఉయ్యూరు	దీపక్‌మహల్		
మచిలీపట్నం	రేవతి పి.ప్యాలెస్		
గుడివాడ	భాస్కర్		
కైకలూరు	మాగంటిథియేటర్		
హనుమాన్‌జంక్షన్	శ్రీకృష్ణాటాకీస్		
నూజివీడు	ద్వారక కాంప్లెక్స్		

జనవరి 13 విడుదల





GOLD FINANCE

» బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-181856

» బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. క్యారెట్‌ను బట్టి రేటు. స్పాట్ క్యాష్ సెల్ : 77801 13535
AJB-181855

PLOT FOR SALE

» విజయవాడ, బందరు రోడ్డు దగ్గరలో గోసాలలో Open Plots, అపార్టుమెంట్స్ మరియు ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. సంప్రదించండి. సెల్ : 92477 70999
AJB - 086044

WANTED

» విజయవాడలో ప్రముఖ సంస్థలో పనిచేయుటకు ఫోటో షాపీ, వీడియో ఎడిటింగ్, Google SEO లో ఫుల్ టైమ్ అనుభవము గల వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సెల్ : 73375 06998
AJB-181661

DISTANCE EDUCATION

» శ్రీవాణి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ : 100% పాస్ గ్యారంటీ ISO 9001 : 2015 Certified APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, MBA, MCA, Cell: 99493 08940
AJB-181660

బిజినెస్ ఆఫర్

➡ TRADING SECTOR లో పెట్టుబడి పెట్టండి, వారం వారం మంచి ఆదాయం పొందండి లేదా ట్రేడింగ్ నేర్చుకోండి. మంచి ఆదాయం సంపాదించుకోండి. ఫోన్ : 9398072799.
SAAA-677

పాత పట్టుచీరలు కొనబడును

» మీ పాత కంచిపట్టు, గద్వాల్, వెంకటగిరి, బెనారస్ ప్యూర్ జరీ చీరలను రూ. 500/- నుండి 20,000/- వరకు కొనబడును. ఈ అవకాశం మీ ఇంటివద్దనే. సంప్ర. అరేఖ్య శారీస్. సెల్ : 99634 22776
AJB - 842

TO - LET

» పటమట, దానయ్యగారి బజారులో # 58-5-13, దత్ రెసిడెన్సీ, ఫస్ట్‌ఫ్లోర్‌లో, 2 B/R ఫ్లాట్ అద్దెకు (క్రైస్తవులకు మాత్రమే) సెల్ : 92464 71857, 98496 86807
AJB - 181718

TOURS & TRAVELS

★ ఇండియన్ రైల్వే అయోధ్య రామ మందిరం ప్రత్యేక రైలు. కాశీ, ప్రయాగ్‌రాజ్ లతో పాటుగా, ఫిబ్రవరి 8న. 7రోజులు భోజనం వసతి, టూర్ మేనేజర్ మొత్తము రూ. 16,400/-. ఫోన్ నంబరు : 7876101010.
WWW.RAILTOURISM.COM
AJI-1285

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి





పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా, సెల్ : 99854 01166
పటమట : 99854 11868, 1 టౌన్ : 99854 09286
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, పెనమలూరు : 99854 09240,
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240, కృష్ణలంక : 99854 09587



బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	90, 97, 107
చికెన్ విత్ స్కిన్	174
చికెన్ స్కిన్‌లెస్	184
నెక్ కోడిగుడ్డు ధర	
విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.65	

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

మోపిదేవి, జనవరి 10 : అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంపీడీవో కె.శ్రీనివాసరావు హెచ్చరించారు. ఉత్తరచిరువోలులంక అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు. ఎంపీడీవో కేంద్రానికి వెళ్లిన సమయంలో సచివాలయ ఉద్యోగి లేకపోవటం, తలుపు వేసి ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ విధుల కేటాయించిన వెల్ఫేర్ అసిస్టెంట్‌ను పిలిపించారు. కేంద్రానికి ఎంత మంది పిల్లలు వస్తున్నారు... ఏమీ చేస్తున్నావంటూ మందలించారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. బియ్యం, పప్పు, ఇతర సరుకులు సచివాలయంలో ఉంచటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంగన్వాడీలకు న్యాయం చేయాలి

జనసేన పార్టీ నాయకులు

అవనిగడ్డ, జనవరి 10 : అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని జనసేన పార్టీ నాయకులు, ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల సంక్షేమ సంఘ అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు డిమాండ్ చేశారు. అవనిగడ్డ ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా అక్క, చెల్లెమ్మ అంటూ మాయమాటలు చెప్పే జగన్మోహన్‌రెడ్డి వారి సమస్యలను ఎందుకు పట్టించుకోవటంలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా అంగన్వాడీల పోరాట నిధికి రూ.15 వేలు పాపారావు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు రాజనాల వీరబాబు, మర్రే గంగయ్య, పూషడపు రత్నగోపాల్, తోట మురళీ, బచ్చు శ్రీహరి, అవనిగడ్డ వెంకటేశ్వరరావు, సుబ్బారావు పాల్గొన్నారు.



దీక్షకు మద్దతు తెలుపుతున్న జనసేన నాయకులు

బెదిరింపులకు భయపడం..

పామర్రు : జగన్ ప్రభుత్వం బెదిరింపులకు భయపడేది లేదని అంగన్వాడీల సంఘ నాయకురాలు కొడాలి ఉమారాణి అన్నారు. బుధవారం ఆందోళనలో ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి పోయే కాలం దగ్గర పడిందన్నారు. కార్యక్రమంలో పద్మజ, వాణి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జీవో ప్రతులను నీళ్లలో..

కూచిపూడి : అంగన్వాడీల ఆందోళన రోజు రోజుకు ఉధృతమవుతుంది. విధుల్లోకి చేరాలంటూ అధికారులు ఇచ్చిన జీవో ప్రతులను బుధవారం మొవ్వ చెరువులో కలిపి నిరసన తెలిపారు. మొవ్వలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వినతిపత్రాలు అందించి జగన్మోహన్‌రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరారు. మొవ్వ, చల్లపల్లి, ఘంటసాల మండలాలకు చెందిన కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

ఎస్మాను లెక్కచేయం..

గుడివాడ రూరల్ : అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం సీడీపీవో కార్యాలయం వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హామీలు ఇచ్చి మోసం చేసిన జగనన్న మాకొద్దు అంటూ నినాదాలు చేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. ఎస్మా ప్రయోగించినా దానిని లెక్క చేయమని స్పష్టం చేశారు. సీఐటీయూ నాయకులు బి.వి.శ్రీనివాసరావు, ఆర్‌సిపి.రెడ్డి పాల్గొన్నారు.



పామర్రులో మాట్లాడుతున్న ఉమాదేవి



గుడివాడ సీడీపీవో కార్యాలయం వద్ద ..

పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

పామర్రు ఇన్‌చార్జి వర్ల కుమార్ రాజా

పామర్రు, జనవరి 10 : పేదల సంక్షేమ, అభివృద్ధి కోసం టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టిందని పామర్రు ఇన్‌చార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. పట్టణంలోని 15వార్డులో బుధవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యాక్రమం నిర్వహించారు. పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

కూచిపూడి : చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని టీడీపీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. అయ్యంకి గ్రామంలో బుధవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాస్, రాజులపాటి పెద్ద మస్తాన్, రాజులపాటి వెంకటేశ్వరరావు, పామర్తి నాగయ్య, మురారి నాగరాజు పాల్గొన్నారు.

అవనిగడ్డ : రాష్ట్ర భవిష్యత్ బాగు పడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిందేనని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ అన్నారు. అవనిగడ్డలో తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో బుధవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజాస్వామ్య గొంతు నొక్కుతున్న జగన్ రెడ్డిని బటన్ నొక్కి తరిమేద్దామన్నారు. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.



అయ్యంకిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న వర్ల కుమార్ రాజా, తదితరులు

కోడూరు : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని టీడీపీ మండల అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు అన్నారు. పోటుమీద, రామకృష్ణాపురం గ్రామాల్లో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, బావిశెట్టి శ్రీనివాసరావు, ఉప్పల శివ నాగరాజు, గోగినేని సోమశేఖరరావు, మల్లిఖార్జునరావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.



పెంజంద్రలో బాబు ష్యూరిటీ కార్యక్రమంలో వెనిగండ్ల, రావి, పిన్నమనేని, కొసరాజు

గుడ్లవల్లేరు : ఏ గ్రామంలో చూసిన సమస్యలే, ఎక్కడా అభివృద్ధి కనిపించటంలేదని గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అన్నారు. చిత్రం, పెంజంద్ర గ్రామాల్లో బుధవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల నుంచి సమస్యలను రాము అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, నియోజకవర్గ జనసేన కన్వీనర్ బూరగడ్డ శ్రీకాంత్, బొప్పన శివ ప్రసాద్, మల్లా రామారావు, పోలవరపు వెంకటరావు, అడుసుమిల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారాయుడిని దర్శించుకున్న కేంద్రమంత్రి

మోపిదేవి, జనవరి 10 : మోపిదేవిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని కేంద్ర ఓడరేవులు, జల మార్గాలు, పర్యాటకశాఖ మంత్రి శ్రీపాద యశో నాయక్ సందర్శించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలు పోసి స్వామిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో ఆయనను సత్కరించారు. ఆలయ ఈవో ఎన్.ఎస్.చక్రధరరావు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు మంత్రికి అందజేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిరువోలు బుచ్చిరాజు, గ్రామ సర్పంచ్ నందిగం మేరీ రాణి, మచిలీపట్నం ఆర్డీవో వాణి, తదితరులు పాల్గొన్నారు. ● సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయానికి భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రసాదం స్కీమ్ ద్వారా 50 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఆలయ ఈవో వినతిపత్రం అందజేశారు.



స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు మంత్రికి అందిస్తున్న ఈవో చక్రధరరావు

సృష్టిలో మధురమైనది స్నేహం ఒక్కటే

1974 - 76 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

చల్లపల్లి, జనవరి 10 : సృష్టిలో మధురమైనది స్నేహం ఒక్కటేనని ఎస్సార్‌వైఎస్పీ జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు అన్నారు. జూనియర్ కళాశాల 1974-76 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక బుధవారం కళాశాలలో ఆనందోత్సాహాల నడుమ జరిగింది. చల్లపల్లి పరిసర ప్రాంతాలతోపాటు విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 60మంది పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న కళాశాలలో కలుసుకుని నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్స్ నల్లూరి రామారావు, టి.సాంబశివరావు, హైస్కూల్ విభాగం ఇన్‌ఛార్జి సుదర్శన్ ప్రసాద్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొల్లిపర మధు, మండవ బాలవర్ధిరావు, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, బండి పరాత్పరరావు, యార్లగడ్డ హనుమంతరావు, తిరందాసు సత్యనారాయణ, నాదెళ్ల శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చల్లపల్లి రాజా చిత్రపటంతో పూర్వ విద్యార్థులు

కాల్వలకు సాగునీరు విడుదల

అవనిగడ్డ రూరల్, జనవరి 10 : పులిగడ్డ క్యాంప్ బెల్ ఆక్విడెక్ట్ నుంచి పంటలను తడుపుకోవటానికి నాలుగు వేల క్యూసెక్కుల సాగునీరు విడుదల చేసినట్లు ఇరిగేషన్ డీఈఈ రవికిరణ్ బుధవారం తెలిపారు. స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కోడూరు మండల పరిధిలో పంటకాల్వలకు సాగునీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రబీలో మినుము సాగుకు ఈ నీరు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మరో పర్యాయం చెరువులు, కుంటలు నింపుకోవటానికి సాగునీరు విడుదలకు ఇరిగేషన్ అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు రవికిరణ్ తెలిపారు

ఆటో కార్మికుల నిరసన

చల్లపల్లి, జనవరి 10 : ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అంటూ అధికార ప్రతిపక్ష పార్టీల స్వార్థపూరిత ప్రకటనలు మానుకోవాలనీ, ఆటో కార్మికుల జీవనోపాధిని దెబ్బతీయవద్దని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు కృష్ణాజిల్లా ఆటోయూనియన్ కార్మికులు ఎస్సార్‌వైఎస్పీ జూనియర్ కళాశాల నుంచి ప్రధాన కూడలి వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు.

మృతుడి కుటుంబానికి మండలి పరామర్శ

చల్లపల్లి, జనవరి 10 : మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ బుధవారం చల్లపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా సాగర్ ఆక్వాఫీడ్స్ అధినేత తలశిల శ్రీనివాసరావు ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆక్వారంగంలో ప్రముఖ పారిశ్రామిక వేత్తగా గుర్తింపు పొందిన తలశిల మృతి తీరనిలోటని మండలి సంతాపం తెలిపారు.



శ్రీనివాసరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మండలి బుద్ధప్రసాద్

అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తాం

జనసేన నేత బండి రామకృష్ణ

మచిలీపట్నం టౌన్, జనవరి 10 : టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాల్లోని సమస్యలను పరిష్కరిస్తామని జనసేన మచిలీపట్నం ఇన్‌చార్జి బండి రామకృష్ణ అన్నారు. బుధ వారం బందరు మండలం తపసిపూడిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ పాలనపై ప్రజలు విరక్తి చెందారని, రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు మెండు భానుమూర్తి, గమ్మిడి గరటరాజు, శ్రీపతి వాకలరావు, శ్రీపతి నాంచారయ్య, పాతపాటి నాగరాజు, దింటకుర్తి వెంకటేశ్వరరావు, గోవింద నాగేశ్వరరావు, పెదయాదర సర్పంచ్ గల్లా తిమోతి, బందరు నగర జనసేన అధ్యక్షుడు గడ్డం రాజు, వంపుగడల చౌదరి, కర్రా రామకృష్ణ, ఉడుముల బుజ్జి, కూనపరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన నేత బండి

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

చల్లపల్లి, జనవరి 10 : కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ కె.గోపాలకృష్ణ హెచ్చరించారు. చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం మండల కమిటీ సమావేశం జరిగింది. గ్రామాల్లో ఎక్కడైనా కోడిపందేల బరులు ఏర్పాటు చేస్తున్నా, కోడికత్తులు తయారుచేస్తున్నా, విక్రయిస్తున్నా ప్రజలకు సమాచారం అందించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో చేకు చిన్నరాట్నాలు, ఎస్సై చిన్నబాబు, ఈవోఆర్డీ బూరేపల్లి అశోక్, పశువైద్యాధికారి వినోద్, ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

మచిలీపట్నం టౌన్ : సంక్రాంతి పండుగ ప్రారంభం కాక ముందే బందరు మండలంలో పలు గ్రామాల్లో పేకాట, జూదం, కోడి పందేలు ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని మంగినపూడి, కొత్తపూడి, చిన్నాపురం, గుండుపాలెం, రుద్రవరం, పోలాటితిప్ప తదితర గ్రామాల్లో జోరుగా పేకాట, కోడి పందేలు, జూదం ప్రారంభించారు. బుధవారం కొత్తపూడిలో పేకాట ఆడుతున్న నలుగురిని ఎస్ఐ చాణక్య దాడి చేసి అరెస్టు చేశారు. వారి వద్ద రూ. 1650 నగదు స్వాధీనం చేసుకున్నారు.

పామర్రు : మండలంలో సంక్రాంతిని పురస్కరించుకొని కోడి పందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శుభాకర్ హెచ్చరించారు.

మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు జగదీష్

నాగాయలంక, జనవరి 10 : విశాఖపట్నం రైల్వే గ్రౌండ్స్ లో ఈ నెల 8, 9 తేదీల్లో రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. టి.కొత్తపాలెం శివారు మరియపురం గ్రామానికి చెందిన తూము జగదీష్ కుమార్ 70 ప్లస్ ఏజ్ కేటగిరిలో 200 మీటర్లలో గోల్డ్ మెడల్, ట్రిపుల్ జంప్‌లో సిల్వర్ మెడల్స్ సాధించారు. వచ్చే నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలో జగదీష్ కుమార్ పాల్గొంటారని పీడీ తెలిపారు.

చల్లపల్లిలో క్రీడా పోటీలు ప్రారంభం

చల్లపల్లి, జనవరి 10 : సంక్రాంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆహ్లాదకరంగా క్రీడల్లో పాల్గొనేందుకు ఆడుదాం ఆంధ్ర పోటీలు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు తెలిపారు. చల్లపల్లి జడ్పీహైస్కూల్‌లో మండల స్థాయి పోటీలను బుధవారం ప్రారంభించారు. పురుషుల, మహిళల కబడ్డీ పోటీలు ప్రారంభించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి పాల్గొన్నారు. కబడ్డీ ఆటల పోటీల్లో 15 గ్రామ సచివాలయాల జట్లు పాల్గొన్నాయి.



కలెక్టరేట్ వద్ద బుక్‌కీపర్ల నిరసన

తాడిగడప బుక్ కీపర్ల నిరసన

మచిలీపట్నం టౌన్, జనవరి 10 : తాడిగడప ప్రాంతాన్ని మునిసిపాలిటీ పరిధిలో చేర్చడం వల్ల ఐదు నెలలుగా జీతాలు అందడం లేదని బుక్ కీపర్లు జానకి, మాధవి, రాజ్యలక్ష్మి, మాధురి అన్నారు. బుధవారం కలెక్టరేట్ వద్ద బుక్ కీపర్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డీఆర్‌డీఏ పీడీ ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు.

సర్పంచ్ సుబ్రహ్మణ్యానికి అవార్డు



అవార్డు అందుకుంటున్న సర్పంచ్ సుబ్రహ్మణ్యం

అవనిగడ్డ రూరల్, జనవరి 10 : దక్షిణ చిరువోలులంకలో సర్పంచ్ సనకా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ పనులను పూర్తి చేశారు. కోడూరు వచ్చిన కేంద్ర సహాయ మంత్రి శ్రీ పాద యశో నాయక్ బుధవారం సర్పంచ్ సనకా సుబ్రహ్మణ్యంకు అవార్డు అందజేశారు. సర్పంచ్‌ను గ్రామ ప్రముఖులు, ప్రజలు అభినందించారు.

నూతన పెన్షన్ స్కీమ్ పెంచాలి

మచిలీపట్నం టౌన్, జనవరి 10 : జీవిత బీమా సంస్థ ఉద్యోగులకు ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ స్కీమ్‌ను 10 నుంచి 14 శాతానికి పెంచాలంటూ ఎల్ఐసీ ఉద్యోగులు బుధవారం ఒక గంట సేపు వాకౌట్ చేసి ఆందోళన చేపట్టారు. ఎల్ఐసీ ఉద్యోగుల ఫెడరేషన్ క్లాస్ 1 అధికారుల సంఘం, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ ఫీల్డ్ వర్కర్ల సంఘం, ఆలిండియా ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘం, ఆలిండియా ఎల్ఐసీ ఉద్యోగుల ఫెడరేషన్ జాయింట్ ఫ్రంట్‌గా ఏర్పడి ఈ ఉద్యమం చేపట్టారు. ఎల్ఐసీ ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్‌కుమార్ అజయ్ కుమార్, జె. సుధాకర్, టి. చంద్రపాల్, రాజశేఖర్, రాగూర్, స్వామి నాథ్, ఎన్.వి. రత్నారావు, పాల్గొన్నారు.







భార్యను వేధిస్తున్న కానిస్టేబుల్ సస్పెన్షన్

మచిలీపట్నం టౌన్, జనవరి 10 : భార్యను వేధిస్తున్న ఓ కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ పి జాషువా బుధవారం సస్పెండ్ చేస్తూ ఉత్తరువులు జారీ చేశారు. 2018లో ఎన్నికల విధుల్లో భాగంగా రవికిరణ్ అనే కానిస్టేబుల్ మండవల్లి డ్యూటీకి వెళ్లాడు. అక్కడ వీఆర్వోగా పని చేస్తున్న మహిళతో రవికిరణ్‌కు పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. వీఆర్వోకు అప్పటికే వివాహమైంది. రవికిరణ్ వీఆర్వో ప్రేమ వ్యవహారం తెలుసుకున్న భర్త విడాకులు ఇచ్చాడు. 2020లో రవికిరణ్ వీఆర్వోను వివాహం చేసుకున్నాడు. కాగా కొంత కాలంగా ఆమెను రవికిరణ్ మానసికంగా వేధిస్తున్నాడు. రవికిరణ్ బాధలు భరించలేక ఆమె చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసు అధికారులు కేసు నమోదు చేశారు. విచారణ జరిపిన అనంతరం రవికిరణ్‌ను ఎస్పీ జాషువా సస్పెండ్ చేశారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

అవనిగడ్డ, జనవరి 10 : ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నంటి మహేష్ తెలిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబుతో కలసి బుధవారంఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులు పలు సమస్యలను మహేష్ దృష్టికి తీసు కెళ్లారు. ఆర్టీసీకి త్వరలో 400 కొత్త బస్సులు రానున్నాయన్నారు. ఎన్ఎంయూ, ఈయు సంఘాల నేతలు మహేష్‌కు సమస్యలు వివరించారు. అనంతరం డిపోలో ఉత్తమ నైపుణ్యం కనబర్చిన కండక్టర్లు, డ్రైవర్లకు ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ హనుమంతరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షు లు మండలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగానే ధాన్యం కొనుగోలు

మచిలీపట్నం, జనవరి10(ఆంధ్రజ్యోతి) : గుడ్లవల్లేరు మండలం కౌతవరం పీఏసీఎస్ ద్వారా ధాన్యం కొనుగోలును పారదర్శకంగానే చేసినట్లు కౌతవరం పీఏసీఎస్ చైర్‌పర్సన్ వి నాగమోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పీఏసీఎస్ పరిధిలోని కౌతవరం12ఆర్‌బీకేలు, శేరిదగ్గుమిల్లి ఆర్‌బీకే పరిధిలోని గ్రామాల నుంచి ఈనెల 9వ తేదీ వరకు 26,666 క్వింటాళ్ల ధాన్యంను ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి కమీషన్లను వసూలు చేయలేదని ఆయన తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యవసాయ కూలీ మృతి

మచిలీపట్నం టౌన్, జనవరి 10 : బందరు మండలం గుండుపాలెంలో రొయ్యల చెరువుల వద్ద కాపలా కాస్తున్న వ్యవసాయ కార్మికుడు తమ్ము దుర్గారావు (49) బుధవారం విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతిచెందాడు. దుర్గారావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎస్ఐ సిహెచ్. పద్మ సంఘటనా స్థలానికి వెళ్లి కేసు నమోదు చేశారు.



GOLD FINANCE

» బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999

AJB-181856

» బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. క్యారెట్‌ను బట్టి రేటు. స్పాట్ క్యాష్ సెల్ : 77801 13535

AJB-181855

PLOT FOR SALE

» విజయవాడ, బందరు రోడ్డు దగ్గరలో గోసాలలో Open Plots, అపార్ట్‌మెంట్స్ మరియు ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. సంప్రదించండి. సెల్ : 92477 70999

AJB - 086044

WANTED

» విజయవాడలో ప్రముఖ సంస్థలో పనిచేయుటకు ఫోటో షాప్, వీడియో ఎడిటింగ్, Google SEO లో ఫుల్ టైమ్ అనుభవము గల వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సెల్ : 73375 06998

AJB-181661

బిజినెస్ ఆఫర్

» TRADING SECTOR లో పెట్టుబడి పెట్టండి, వారం వారం మంచి ఆదాయం పొందండి లేదా ట్రేడింగ్ నేర్చుకోండి. మంచి ఆదాయం సంపాదించుకోండి. ఫోన్ : 9398072799.

SAAA-677

DISTANCE EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ : 100% పాస్ గ్యారంటీ ISO 9001 : 2015 Certified APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, MBA, MCA, Cell: 99493 08940

AJB-181660

TOURS & TRAVELS

★ ఇండియన్ రైల్వే అయోధ్య రామ మందిరం ప్రత్యేక రైలు. కాశీ, ప్రయాగ్‌రాజ్ లతో పాటుగా, ఫిబ్రవరి 8న. 7రోజులు భోజనం వసతి, టూర్ మేనేజర్ మొత్తము రూ.16,400/-. ఫోన్ నంబరు : 7876101010. www.RAILTOURISM.COM

AJI-1285

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి



